# ముసుగు



యస్. పురుషోత్తమాచార్లు

మెయిలెందుకో ఓ చిన్న స్టేషనులో ఆగిపోయింది.

హౌరా మెయిల్లోని ప్రతి కంపార్ట్మెంటూ ఓపుష్పక విమానంలా ఎక్కేవారి కల్లా చోటు చూపుతోంది. రెండవ తరగతి పెట్టెలోనే జనం క్రిక్కిరిసి పోయి ఉన్నారు. కలకత్తాదాకా సుఖంగా

ప్రయాణించాలన్న ఉద్దేశ్యంతో సెకండ్ క్లాస్ స్లీపర్ టిక్కెట్టు తీసుకున్న విశ్వానికి ఆ పెట్టె ద్వారంలో నుంచోవటానికి మాత్రమే చోటు దొరికింది.... సీటు సీటుకి మధ్యలో సామాన్లు పేర్చబడి ఉన్నాయి. దొడ్లో కెళ్ళేందుకు వీల్లేకుండా కొందరు దారి నిండా పడకలు పరిచేరు. పై బెర్తుల నుంచి వినవస్తోన్న గురకల ధ్వనులు. రైలు చప్పుడు కన్నా కర్ణ కఠోరంగా ఉన్నాయి. కంపార్ట్‌మెంటులో చాలా భాగం చీకటిగా ఉంది.

రైలు కదిలింది.

గూడూరి నుంచి ద్వారంలో నుంచుని ప్రయాణం చేస్తున్న విశ్వానికి నిద్ర ముంచుకొస్తోంది. లోనికెళ్ళేందుకు అంగుళం మేర సందు లేదు. అతను నుంచున్న చోటికి వెనగ్గా తలుపునానుకుని నిలువెత్తు సామాన్ల గుట్ట వెలిసింది. ఆ సామాన్ల దొంతరపై ఓ యిద్దరు వ్యక్తులు చేరగిలబడి కునికిపాట్లు పడుతోన్నారు

పెట్టె రెండో ద్వారం వద్ద మాత్రం ఓ దీపం వెలుగుతోంది. చలిగాలి ముఖాన్ని కోస్తోంది. ద్వారం వెలుపలి రాడ్‌ని పట్టుకున్న విశ్వం చేతి వేళ్ళు కొంకర్లు పోతోన్నాయి. చలిగాలి వత్తిడికి శ్వాస సులభంగా అందటం లేదు. ఇది కాక మరో బెడద వచ్చి పడింది. ఉపహా దడపా దొడ్లోకెళ్ళే వారికల్లా వెలుపలి మెట్ల పైకి తప్పుకుని దారినివ్వాల్సి వస్తోంది. ఇంత డబ్బూ తగలేసి ఈ స్థితిని కొని తెచ్చుకున్న తన అవివేకానికి విచారించేడతను.

తెనాలి స్టేషన్లో అతి చాకచక్యంగా పెట్టెలోకి దూరిన టి. టి. ఇ. వెంటే తానూ లోనికెళ్ళేడు విశ్వం. పెట్టెలోని జనం అంతా కూడా గాఢ నిద్రల్లో ఉన్నారు. దీపం వెలుగుతోన్న రెండో ద్వారం వద్ద మాత్రం ఓ యిద్దరు మగవాళ్లూ, మరో యిద్దరు ఆడవాళ్లు కలిసి పేకాడుతోన్నారు. వారి పక్కనే దొడ్లోకెళ్ళే సందులో ఓ వృద్ధుడూ, ఓ వృద్ధురాలూ జీర్ణ వస్త్రాల తోనూ, జీవకళను కోల్పోయిన శుష్క వదనాలతోనూ చేరగిలబడి-పేకాడుతోన్న వ్యక్తులు మధ్య మధ్య నవుల్తోన్న జీడిపప్పు వంక ఆశగా చూస్తోన్నారు.

నిద్ర పోతోన్న ప్రతి వారినీ తట్టి లేపుతూ టికట్లు చెక్ చేస్తున్నాడు. టి. టి. ఇ. మేల్కొన్న వారిలో కొందరికి ఉక్క పోసిందేమో కిటికీలు తెరిచారు. పెట్టె నిండా క్రొత్త గాలులు నిండి పోయాయి. కొందరు పక్కలు సర్దుకుంటున్నారు. మరికొందరు మంచినీళ్ళు తాగుతున్నారు. కొంత మంది ధూమపానం చేస్తోంటే మరికొంతమంది చుట్టూ నిద్రిస్తోన్న ఆడవాళ్ళ వంక చూస్తోన్నారు.

ఓ ప్రక్క నడవాలో నడుం వాల్చిన

అయిపంట ఆడపడుచుకరు గుక్కపట్టి ఏడుస్తోన్న పాప నోటికి రొమ్మునందించింది. అచ్ఛాదన తప్పి కొందరి దృష్టి నాకర్షిస్తోన్న ఆవిడ వక్షస్థలాన్ని గమనించిన ఆవిడ భర్త పైబెర్తు నుంచి నిద్రలో ఉన్న ఆపెణ్ణి హెచ్చరించలేకా, మౌనంగా ఉండలేకా తలక్రిందులవుతున్నాడు.

రెండో ద్వారం వద్ద పేకాటలో మునిగిపోయిన నలుగురు వ్యక్తులూ టి. టి. ఇ. కంపార్టుమెంటులోకి వచ్చాడన్న సంగతినంతవరకూ గమనించలేదు. అతను తమ

> మన సమాజంలో ధనవంతుడే కానక్కరలేదు. ధనవంతుడు లాగ నటించ గలిగినవాడు కూడా లోకాన్ని మోసగించ గలడు.

వంక రావటం చూచి ఓసారి గతుక్కుమన్నారు. కాని అతను వస్తోన్న విషయం గమనించనట్టుగా కూడబలుక్కుని లేనిపోని ఉత్సాహంతో కేరింతలు వేస్తూ ఆటలో మునిగిపోయినట్టుగా నటించసాగారు. అత్యంతాధునిక దుస్తులు ధరించి గొప్పింటి వాళ్ళలా కనిపిస్తోన్న ఆ నలుగురి బెర్తులపై నుంచి వెళ్ళి దొడ్డిదారిలో వణవణ వణుకుతూ ముడుచుక్కుచుని ఉన్న ముదుసలి దంపతులపై పడింది టి. టి. ఇ. దృష్టి.

''టికెట్టుందా?' అడిచినట్టున్న ఉరుమి కంఠధ్వనికి ఉలిక్కిపడ్డారా వృద్ధ దంపతులు. భయంతోనూ, వినయంతోనూ లేదన్నట్టుగా తలాడించాడా వృద్ధుడు.

''రేచిలా రండి.' కర్కశంగా పలికాడు టి. టి. ఇ.

అతన్నేదో బ్రతిమాలుతూనే, ఉసూరుమంటూ లేచారు వాళ్ళిద్దరూనూ. వారికో ప్రక్క దారినిస్తూనే పేకాటలో లీనమయిపోయినట్టుగా ఉండిపోయారా నలుగురూనూ. ముసలాళ్ళనేవో వివరాలడుగుతూనే ముందుకెళ్ళబోయిన టి టి ఇ. ఓసారి వెనక్కి చూచేడు. టికట్టు లేకండా అంత నిర్భయంగా ఉండలేరనే నమ్మకంతోనూ, పసందుగా నడుస్తోన్న వాళ్ళ ఆటని డిస్టర్బ్ చేయటం ఎందుకను కొంటూ వెళ్ళిపోయేడతను.

ఎక్కడో మధ్యలో ట్రైను రిపేరుండటంవల్ల ఆగిపోయింది ట్రైను. ముసలాళ్ళ నిద్దర్నీ ప్రక్కనే ఉన్న గార్డు పెట్టెలోని రైల్వే పోలీసుల కప్పజెప్పి మరో కంపార్టుమెంటుకేసి వెళ్ళాడు టి. టి. ఇ.

ఆటినలా వెంటనే పేకాట మూసివేస్తూ ఒకేసారి [illegible]క్కున్నట్టుగా

నలుగురూ నవ్వుకోవటం చూచి వారివంక అనుమానంగా చూచేడు విశ్వం.

మెయిలు విజయవాడ దాపుకొస్తూన్నట్లుంది. తూర్పున ఆకాశంలో వెలుగు రేఖలు తెలతెల్లగా కనుపించసాగాయి. దూరంగా మసకగా కనిపిస్తోన్న గాంధీ కొండపై చీకట్లు సన్నగిల్లుతోన్నాయి. పెట్టెలోని జనంలో కదలిక వచ్చింది. ముఖాలు కడుక్కోవటానికి రావాల్సిన సరంజామాను సంచుల్లోంచి వెలికితీయసాగారు.

బండి విజయవాడ ఔటర్ సిగ్నల్ ముందు ఆగిపోయింది. అంతవరకూ పేకాడిన వాళ్ళలోని ఇద్దరు మగాళ్ళూ రైలు దిగిపోయేరు.

"మేం ఈ ప్రక్కనుంచెలాగో స్టేషనుముందు కొచ్చి నుంచుంటాం కానీ! మీరుమాత్రం సామానదీ కూలీ జేసుకుని జాగ్రత్తగా బయటికి రండేం!" పెట్టెలో ఉండిపోయిన ఆడాళ్ళిద్దర్నీ ఉద్దేశించి అన్నారు వాళ్ళిద్దరూనూ. సామాన్లవి తలుపులవద్దకి చేరవేస్తోన్న ఆ ఇద్ద రాడాళ్ళ వంకా, హడావిడిగా పట్టాలు దాటుకొంటూ వెడుతోన్న మగాళ్ళిద్దరి వంకా ఆశ్చర్యంగా చూసాడు విశ్వం. తనవంక చూస్తోన్న విశ్వాన్నిచూచి సిగ్గుతో తలలు వంచుకున్నారా స్త్రీలు. విశ్వం మనస్సులో రాత్రి పోలీసు కస్టడీలోకి వెళ్ళిన వృద్ధదంపతుల దీన వదనాలు లీలగా మెదిలేయి.

బండి కదిలింది. అరగంట దాటేక తూర్పు తెల్లవారినవేళ విజయవాడను వదిలిపెట్టి ఓ రెండుగంటలపాటు ప్రయాణించిన రైలు. నిండుగా ప్రవహిస్తూ గట్లను కోతవేస్తూ వెల్లువలా పారుతోన్న గోదావరిని దాటి రాజమండ్రి చేరింది. రాజమండ్రిలో విశ్వానికి కూచోవటానికి స్థలం దొరికింది. అక్కడే రైలెక్కిన ఓ ఖద్దరుగుడ్డల ఆసామీ, ఆయనగారి సతీమణీ, ఆరుగురు పిల్లలూ కంపార్టుమెంటు నిండా సందు దొరికిన చోటల్లా ఆక్ర


---

● ఒక క్లయింట్ చిరాకు పడుతూ ప్లీడర్‌గారి దగ్గరకు వొచ్చి "గత నెల 8వ తారీకున రెండుసార్లు తమను కన్సల్ట్ చేసినట్లు బిల్లు పంపారు. నేను ఒక్కసారే వొచ్చాను" అన్నాడు

"ఆ రోజు సోమవారం .. వాన కురుస్తోంది కదూ!" అన్నాడు ప్లీడరు.

"ఔను."

"ఆ రోజు మీరు బైటికి వెళ్ళి మళ్ళీ వొచ్చి, మీ గొడుగు ఇక్కడ వొదిలేశారేమోనని నన్ను అడిగారు. అది రెండో కన్సల్టేషన్!" అన్నాడు ప్లీడరు.




మించుకున్నారు. ఆ చివరొకడూ, ఈ చివరొకడూ చేరిన పిల్లల్ని పేరుపేరునా పిలుస్తూ తమదగ్గరికి రమ్మంటూ ఆవిడ వేసే కేకలకు పెట్టె అదిరిపోతోంది.

అక్కడికే వేళ మించిపోయినట్టుగా బండి కదిలిన కాసేపటికే ఇద్దరు ఆసామీ గారి సతీమణి పేము బుట్ట తెరిచి ఫల హారాలను వెలికితీసి ఎదురుగా ఉన్న ఓ పెట్టెపై పరిచింది. ఇక నలుమూలలా చేరిన పిల్లలందరికీ వాటిని చేరవేసేందుకు ఆవిడ చేసిన హడావుడికి పెట్టె అంతా అల్లకల్లోలమయిపోయింది. విశ్వం కొన్న పేపర్ని కాస్త తీసేసుకుని పఠ నంలో మునిగిపోయాడా ఇద్దరుఆసామీ. అతను పెట్టెలోకి వచ్చినప్పటినుంచీ బండి వాల్తేరు చేరేదాకా ఒక్క-క్షణం కూడా నోట చుట్టలేకుండా ఉండటం విశ్వం గమనించలేదు.

వాల్తేరుచేరాక మరచెంబొకటి ఇద్దరు ఆసామీగారిచేతికందించి మంచినీళ్ళకని పంపింది ఆయనగారి సతీమణి. ఆయ నో సారి భుజంమీద అంచులు చెడకుండా మడతవేసినటర్కీకండువా నోసారి తడుము కుని. కళ్ళజోడు నో సారి మృదువుగా తుడుచుకుని స్ప్రెన్సరుచుట్టపొగని గుప్పు గుప్పుమంటూ వదులుతూ రైలు దిగు తూనే ప్లాట్‌ఫారం టిక్కట్టు చెక్ చేస్తోన్న టి. సి. దృష్టిలో పడిపోయాడు.

నోట్లో చుట్టని పెదిమలపై ఆ చివరి నుంచి ఈ చివరకు త్రిప్పుతూ హడా

విడిగా లాల్చీ జేబులన్నీ వెతికా డాయన. మరచెంబును టి సి. గారిచేతికోసారి అం దించిమరోసారిజేబులన్నీ వెతికి చెంబందు కుని కిటికీదగ్గరకు వెళ్ళి టికట్లగురించి శ్రీమతి నడిగేడు. ఆవిడగారు ఆర్భాటంగా ఉన్నపెట్టెలన్నీ సంచుల్నీ వెతికి టికట్లు తీసి భర్త కందించింది. హుందాగా రెండు పూర్తి టికట్లనీ, మూడర టికెట్లనీ టి. సి. కందించా డాయన. ఓసారి వాటిని చెక్ చేసి వెనక్కివ్వబోతూ అనుమానంగా మనుషుల్ని లెక్కవేయసాగాడు టి. సి.

ఖద్దరుఆసామీ నోటినుంచి చుట్ట అప్పుడు ఊడిపడింది। పీళ్లనముల్తూనే చిన్నపిల్లల్ని ముగ్గుర్నీ చూసేడు. కాని అంతలోనే టిఫిన్‌కు తీసినపెట్టెల్నీ సీటు క్రిందకు తోయటానికి ఇబ్బందిపడుతోన్న తల్లికి సహాయం చేసేందుకు వచ్చిన పెద్ద పిల్లలు ముగ్గుర్నీ చూస్తూనే అతనిముఖం పాలిపోయింది.

టి. సి. ముఖం అరుణిమ దాల్చింది. ఇలాంటి వ్యక్తుల్ని పసికట్టకలిగిన అతని అనుభవాన్ని మనస్సులోనే అభినందిం చాడు విశ్వం. డబ్బు కట్టం డం టూ ముగ్గురు పెద్ద పిల్లలకీ టికటు వ్రాయ టానికి జేబులోంచి పుస్తకం వెలికి తీశా డతను.

ఖద్దరు ఆసామీలో అందాకా ఉన్న హుందాతనం మటు మా యమ యిం ది. టి.సి. ని బ్రతిమిలాడాసాగాడు. ఇంతలో బండి కూతవేసింది. అలా అతన్ని బ్రతి మిలాడుతూనే కొంతదూరం వెళ్ళిన ఆ ఆసామీ కదులుతోన్న రైల్లోకి దిగాలుగా వచ్చిచేరాడు.

ఆ కుటుంబం కాస్తా విజయనగరంలో దిగిపోయింది.

బండి బరంపురం చేరింది. సందె చీకట్లూ, సన్నని గాలీ మనస్సు కాహ్లాద కరంగా ఉన్నాయి. జనమంతా రైలుదిగి సేదతీర్చుకోసాగారు. విశ్వం కాంటీను కెళ్ళి మళ్ళీ వచ్చేసరికల్లా అతని ప్రక్కనే ఉన్న బెంచీపై ఓ కుటుంబం అట్టహా సంగా ఆక్రమించుకుని ఉంది. ఆయన గారు ఖరీదైన సూటు వేసి, పైపు కాలుస్తూ టైమ్స్ వీక్లీ చూస్తోన్నారు. అ త ని ప్ర క్క నే ఉన్న బ్రీఫ్ కేసుపై 'సీతాపతిరావు' అన్న అక్షరాలు కొట్టొ

---

''ఎందుకంత భయపడుతున్నారు?'' అన్నాడు డాక్టర్.

''ఆపరేషన్ చేయించుకోవటం నాకిది మొదటిసారి'' అన్నాడు రోగి.

''అందుకని భయపడాలా? ఆపరేషన్ చేయటం నాకూ ఇదే మొదటిసారి. అతే మాత్రం నేను భయపడుతున్నానటయ్యా?'' అన్నాడు డాక్టర్.

వచ్చినట్టు కనిపిస్తోన్నాయి. ఆవిడగారు ధగధగా మెరిసిపోతోన్న పట్టుచీరెలో మెడనిండా బరువైన నగలతో ఎర్రని పెదవులపై చిరునవ్వు పులుముకుని వక్క పొడి పలుకుల్నేరి సుతారంగా నోట్లో వేసుకుంటోంది. ఆవిడగారి శరీరంనుంచి మేలురకం సెంటువాసన రైలుపెట్టెంతా గుబాళిస్తోంది. విలువయిన గుడ్డల్లో జట్టు కత్తిరించబడిన పాపలిద్దరూ కిటికీముందు చేరి కబుర్లు చెప్పుకుంటున్నారు. బెంచీ క్రిందా, ఆ ప్రక్కా, ఈ ప్రక్కనా పెద్ద సైజు తోలుపెట్టెలూ, బెడ్డింగూ, పేం బుట్టలూ, అంతా ఖరీదయిన వాతావర ణంలా తోచింది విశ్వానికి.

రైలు కదిలింది.

డైనింగ్‌కార్ వాళ్ళు సరఫరా చేసిన భోజనం వాసనలు ముందుభోగీల కిటికీ ల్లోంచి, పెట్టెలోపల్నించీ విశ్వంముక్కు పుటాల్ని సోకాయి. మెయిలు వేగంగా వెళుతోంది. మధ్యమధ్య రైల్వే ట్రాక్‌కు దగ్గరలో ఉన్న పల్లెటూళ్ళలోని దీపాలు మిణుకుమిణుకు మంటూ వెనక్కెళ్ళి పోతున్నాయి.

రాత్రి పదిన్నరా ఆ ప్రాంతంలో కటక్ దాటాక, టి. టి. ఇ. పెట్టెలోకి వచ్చాడు. అదంరినీ చెక్ చేశాడు. సీతాపతి రావుగారు పైమ్స్‌వీక్లీలోంచి తలెత్తకుం డానే "పాస్" అన్న పలుకుల్ని విని మౌనంగా ఆయన్ని దాటి వెళ్ళిపోయాడు.

విశ్వానికి మగత ముంచుకొచ్చింది. కిటికీ తలుపుల్ని మూసివేసి నిద్రలోకి జారిపోయాడు. రాత్రంతా రైలు పరు గెడుతూనే ఉంది.

సీరెండ చుబుకాల్ని తడిమింది. కళ్ళుతెరిచిన విశ్వానికి కలకత్తా నగర శోభలు కన్పించేయి. ఇళ్ళల్లోంచీ, రైల్వే లైనుప్రక్కనే ఉన్న కొలనులలోనుంచీ చేపలవాసన నాసికారంధ్రాల్ని సోకింది.

మెయిలు హౌరా చేరింది.

స్టేషనంతా అల్లకల్లోలంగా ఉంది. విశ్వం తన సూటుకేసునీ, హోల్డాలునీ చేతబట్టుకుని నడిచాడు. మధ్యలో ఎక్సైజు వాళ్ళతన్ని ఆపి సామానుని చెక్ చేశారు. పెద్దెమూత వేస్తూ తలెత్తిన విశ్వానికి సీతాపతిరావుగారు నోట్లో పైపుతో ఠీవిగా నాగా నడుస్తూ కనిపించేరు. వెనుక ఆర్భా టంగా కూలీలతోనూ,హుందాగానూ నడు స్తోన్న అతన్ని ఏదో ప్రశ్నించబోయి వెనుకాడుతూ ఆగిపోయిన ఎక్సైజు అధి

---

● "త్వరలో మీరు విధవరికానికి గురవుతారు. తమ భర్త దారుణంగా హత్య చేయబడతాడు...." అన్నాడు జ్యోతిష్కుడు.

"నేను నిరపరాధిగా బైటపడతానా?" అని అడిగిందా ఇల్లాలు.




కారిని దాటి వెళ్ళిపోయారాయన. మౌనంగా ఆ వంక తెల్లమొగం వేసి అలాగే చూస్తూఉండిపోయాడా అధికారి.

గేట్ వద్ద టి. సి. ప్రయాణీకుల్ని చెక్ చేస్తున్నాడు. కుటుంబాన్నీ, లగేజీనీ కూలీలతో సహా బయాటికి పంపి ఓ క్షణం ఆగిపోయారు సీతాపతిరావు గారు. జేబులోంచి వాలెట్ బయటకు తీసి జిప్ లాగుతూ పలికరాయన.

"ఖరగ్‌పూర్ నుంచి వస్తున్నాము. స్టేషన్ కొచ్చే సరికల్లా బండి కదిలింది. టికెట్ తీసికోవటానికి వీల్లేక పోయింది. ప్లీజ్ కట్ ది టికెట్ ఫరవర్ ఫోర్," అంటూ వాలెట్‌లోని నోట్ల దొంతరలోంచి ఓ పది రూపాయల నోటును లాగి టి.పి. చేతి కందించి హుందాంగా ముందుకు సాగిపోయారాయన. టి. పి. పుస్తకం తెరిచి టికట్టును వ్రాసుకో సాగాడు.

ఎక్కడి బరం పురం? ఎక్కడి ఖరగ్‌పూర్? కళ్ళతో ఇదంతా చూచిన విశ్వానికి ప్రపంచం గిర్రున తిరుగు తోన్నట్లు తోచింది. అతని కళ్ళ ముందు రంగు రంగుల స్వప్న సీమలన్నీ చెల్లా చెదరైపోయినట్టు తోచింది. అతనికి తటస్థ పడిన వ్యక్తుల పై మెరుగుల ముసుగుల్లోని వ్యక్తిత్వపు విలువలు లోకం పోకడను కొంత వరకు తెలిసేలా చేసాయాతనికి.

అప్పుడే వచ్చి ఆగిన రైలేదో గట్టిగా కూతవేసింది. ఆ కేకకు త్రుళ్ళిపడిన విశ్వం గబగబా ముందుకు నడిచాడు.